తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
2 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 29
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశమంతా ఏకమైంది



- లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం
- బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ తీవ్ర విమర్శలు
- శివుడి ఫోటో చూపిస్తూ.. శివుడి నుంచి ప్రేరణ పొందా
- దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరోణకు కృషి చేసింది
- నోట్ల రద్దు, జిఎస్టీతో దేశం అతలాకుతలం
- నీట్ పరీక్షలో అవతవకలపై ఎందుకు చర్చించరు
- అధికార బిజెపిని ఏకి పారేసిన విపక్షనేత రాహుల్

**తరంగాలు-న్యూఢిల్లీ,**
లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగంపై రచ్చ రాజుకుంది. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా తన తొలి ప్రసంగంతోనే బీజేపీపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. శివుడి నుంచి తాను ప్రేరణ పొందానని , శివుడి ఫోటోను రాహుల్ గాంధీ లోక్‌సభలో చూపించారు. అయితే స్పీకర్ అభ్యంతరం తెలిపారు. శివుడి ఫోటోను చూపిస్తే -మిగతా 2 లో






## హైకోర్టులో కెసిఆర్‌కు చుక్కెదురు

- విద్యుత్ విచారణ కమిషన్ రద్దు పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్,**
తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఎదురుదెబ్బ తగిలింది. విద్యుత్ విచారణపై వేసిన కమిషన్ ను రద్దు చేయాటంలూ కేసీఆర్ వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ప్రభుత్వ వాదనలకు న్యాయస్థానం ఏకీభవించింది. విద్యుత్ అవకతవకలపై జ్యుడిషియరీ కమిషన్ -మిగతా 2 లో



## ఢిల్లీలో తొలి కేసు నమోదు

- అమల్లోకి వచ్చిన కొత్త న్యాయవ్యవస్థ

**న్యూఢిల్లీ,**
భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత కింద తొలి కేసు నమోదైంది. న్యూదిల్లీ రైల్వే స్టేషన్ పరిధిలోని ఓ -మిగతా 2 లో



## విపత్తుల నిర్వహణ ఇక హైడ్రాగా మార్పు

- విభాగానికి కీలక బాధ్యతలు అప్పగించాలని నిర్ణయం
- పరిధిని అవుటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరణ
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

**తరంగాలు-హైదరాబాద్,**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగానికి అత్యంత కీలక బాధ్యతలు అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అనుగుణంగా వ్యవస్థాగత మార్పులతో పాటు, బాధ్యతల పంపిణీ జరగాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో -మిగతా 2 లో



## ఎమ్మెల్యే పల్లా అరెస్ట్

హైదరాబాద్,జూలై1(ఆర్ఎన్ఎ): భారాసకు చెందిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అరెస్ట్ అయ్యారు. నిరుద్యోగుల డిమాండ్ల సాధన కోసం గాంధీ ఆసుపత్రిలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ నిరుద్యోగ జేఏసీ నేత మోతీలాల్ -మిగతా 2 లో

## జగిత్యాలకు శని వదిలింది

- ఎంగిలిమెతుకుల కోసం సంజయ్ ఎగిరి పోయిండు
- కవిత సమా అనేకమంది ఆయనను లీడర్ చేసింద్రు
- జీవన్ రెడ్డి కూడా చేరికలను ఆహ్వానించడం లేదు
- దమ్ముంటే ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి
- గతంలో మేము బాజాప్తా పార్టీని విలీనం చేయించాం
- జగిత్యాల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కెటిఆర్



**తరంగాలు-జగిత్యాల,**
గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాలకు పట్టిన శని పోయిందని ఈ నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నట్లు -మిగతా 2 లో

## ఇందిరమ్మ ఇళ్లతో పేదింటి కల నెరవేరుస్తాం

- బడ్జెట్‌లో నిధుల కేటాయింపు చేయిస్తాం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



2

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం



- కొత్త ప్రభుత్వంలో పెన్షన్లతో కార్యక్రమాలకు శ్రీకారం
- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పనిచేస్తున్నాం
- పెనుమాకలో పెన్షన్ల పంపిణీ చేపట్టిన సిఎం చంద్రబాబు

**తరంగాలు-అమరావతి,.**
ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. వారి జీవన ప్రమాణాల పెంపునకు మొదటి అడుగుపడిందని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. సోమవారం ఉదయమే ఆన -మిగతా 2 లో



## గవర్నర్ తో సిఎం రేవంత్ భేటీ

- కేబినేట్ విస్తరణ, అసెంబ్లీ సమావేశాలపై ఊహాగానాలు
- నామినేటెడ్ ఎమ్మెల్సీలపైనైఆ చర్చించి ఉంటారని టాక్

**హైదరాబాద్,**
రాష్ట్ర కేబినెట్ ను విస్తరించొచ్చు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ సి.పి. -మిగతా 2 లో

# రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశమంతా ఏకమైంది

(మొదటి తరువాయి)

తప్పవుతుందా..? అని రాహుల్ ప్రశ్నించారు. శివుడు శాంతికి ప్రతీక, హింసకు వ్యతిరేకమని.. బీజేపీ హిందువులకు వ్యతిరేకమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రాహుల్. భగవాన్ శివుడి నుంచి తాను ప్రేరణ పొందినట్లు తెలిపారు. దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపేర్కొన్నారు. భారత్ అనే భావన, రాజ్యాంగంతోపాటు భాజపా ఆలోచనలను ప్రతిఘటించిన లక్షలాదిమందిపై గత పదేళ్లలో క్రమపద్ధతిలో దాడి జరిగిందని ఆరోపించారు. తానూ బాధితుడినేనని.. తనపై 20కిపైగా కేసులు మోపారన్నారు. నాకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. నా ఇల్లు తీసేసుకున్నారు. ఈడీ ఆధ్వర్యంలో 55 గంటల పాటు విచారణ ఎదుర్కొన్నా అని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉండటం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొంటూ.. అధికారంలో కంటే ఇదే ఎక్కువ విలువైనదని, ఇందులో 'సత్యం' ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ మాట్లాడుతుండగా ప్రధాని సహా భాజపా ఎంపీలు పదే పదే అభ్యంతరం తెలపడం గమనార్హం. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, భాజపాపై విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ.. సభలో కొన్ని ఫొటోలను చూపించారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. హిందువులను హింసావాదులుగా రాహుల్ పేర్కొనడం ఆమోదనీయం కాదని దుయ్యబట్టారు. అటు కేంద్ర మంత్రి అమిత్ షా సైతం విపక్ష నేత క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు కారకులైన వారికి.. అహింస గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. అయితే.. తాను భాజపాను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశానని.. ఆ పార్టీ, ఆర్ఎస్ఎస్‌లే మొత్తం హిందూ సమాజం కాదని రాహుల్ తెలిపారు. అన్ని మతాలు ధైర్యం, నిర్భయత, అహింస సందేశాలను చాటి చెబుతున్నాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగంలో నీట్, అగ్నివీర్‌ల ప్రస్తావన లేదు. ప్రొఫెషనల్ పరీక్ష అయిన 'నీట్'ను కమర్షియల్‌గా మార్చారు. గతంలో తీసుకొచ్చిన రైతు చట్టాల వల్ల 700 మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. వారికి సంతాపంగా సభలో మౌనం కూడా పాటించలేదు. భాజపా హయాంలో సంస్థలు నిర్వీర్యమయ్యాయి. దేవుడితో ప్రత్యక్షంగా మాట్లాడతానని స్వయంగా ప్రధాని చెప్పారు. భాజపా ప్రభుత్వం.. జమ్మూకశ్మీర్‌ను రెండు ముక్కలు చేసింది. అల్లర్లతో మణిపుర్ అట్టుడికి పోయినా.. ఇప్పటివరకు ప్రధాని వెళ్లలేదు. అక్కడ నా కళ్లముందే పిల్లలపై బుల్లెట్ల వర్షం కురిసింది. నోట్ల రద్దు వల్ల యువత ఉపాధి కోల్పోయింది. జీఎస్టీ వల్ల వ్యాపారులు, ప్రజలు అనేక బాధలు పడ్డారు. వీటి వల్ల దేశప్రజలకు కలిగిన లాభం ఏంటని విపక్షనేత రాహుల్ ప్రశ్నించారు. హిందుత్వ పేరుతో దేశ ప్రజలను బీజేపీ భయపెడుతోందని మండిపడ్డారు. ప్రధాని మోదీ మణిపూర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం జరుగుతుందన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. బడా పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. తాను దేవుడితో నేరుగా మాట్లాడతానని మోదీ చెప్పారు.. నోట్ల రద్దు చేయాలని దేవుడే మోదీకి చెప్పి ఉంటారంటూ రాహుల్ పేర్కొన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను సర్వనాశనం చేశారని.. ఉద్యోగాలు లేక యువత అల్లాడుతోందన్నారు. అగ్నివీర్ పథకంపై తీవ్ర విమర్శలు చేశారు. అగ్నివీర్ జవాన్లు యుద్ధంలో చనిపోతే అమర జవాన్ హోదా లభించదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామన్నారు. ఈ సారి గుజరాత్ లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని.. రాసిపెట్టుకోండంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# విపత్తుల నిర్వహణ ఇక హైడ్రాగా మార్పు

(మొదటి తరువాయి)

సోమవారం సాయంత్రం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హెచ్ఎండీఏ, మూసీ డెవెలప్మెంట్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ భౌగోళిక పరిధిని విస్తరించనున్న దృష్ట్యా విపత్తుల నిర్వహణ విభాగం పరిధిని కూడా అవుటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు ఈ విభాగం సేవలు అందించేందుకు అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. ఇకపై ఈ విభాగాన్ని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ (హైడ్రా) అని పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. డీఐజీ స్థాయి అధికారి ఈ విభాగానికి డైరెక్టర్గా, ఎస్పీ స్థాయి అధికారులు అడిషనల్ డైరెక్టర్లుగా ఉండేలా చూడాలని సీఎం చెప్పారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు, సిటీ ట్రాఫిక్, వివిధ విభాగాల నుంచి ప్రత్యేక టీమ్లు ఈ విభాగంలో నియమించాలని సూచించారు. కేవలం వరదలు, ప్రమాదాలు సంభవించినప్పుడే కాకుండా ఇకపై విపత్తుల నిర్వహణ విభాగం సిటీ ప్రజలకు నిరంతరం సేవలు అందించేలా పునర్వవస్థీకరణ జరగాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నగరంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలన్నింటిలో హైడ్రా క్రియాశీలంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దాదాపు రెండు వేల కిలోమీటర్ల జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న చెర్వులు, కుంటలను పరిరక్షించటం, సిటీలోని నాలాలు, ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురవకుండా కాపాడే కీలక బాధ్యతలను ఈ విభాగమే చేపట్టాలని నిర్ణయించారు. దీంతో పాటు హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణ, తాగు నీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరా లైన్లు, డ్రైనేజీలు, వరద నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ వ్యవహారాలన్నింటిలోనూ ఈ విభాగం సేవలను అందిస్తుంది. అందుకు వీలుగా ఈ విభాగం పునర్వ్యవస్థీకరణ, సిబ్బంది, విధులు, నిధుల కేటాయింపు, బాధ్యతలపై ముసాయిదా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. ÷ఔసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ సిటీకి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చేలా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు. హైదరాబాద్ సిటీలోని చారిత్రక ప్రాధాన్యమున్న కట్టడాలు, శిథిలమైన నిర్మాణాలను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. సిటీ లైబ్రరీ, చార్మినార్ సమీపంలోని ఆయుర్వేద హాస్పిటల్, నిజామియా అబ్జర్వేటరీ, గుడిమల్కాపూర్ కోనేరు లాంటి వివిధ చారిత్రక ప్రదేశాలపై జీహెచ్ఎంసీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ను ప్రదర్శించింది.

# జగిత్యాలకు శని వదిలింది

(మొదటి తరువాయి)

అనిపిస్తోందని అన్నారు. కొన్ని సందర్భాల్లో కష్టాలు వచ్చినప్పుడు మనషుల విలువ తెలుస్తది. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. గట్టి నాయకులు కొట్టుకుపోరు. గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే. గడ్డిపారల్లాంటి మీరు వెళ్లలేదు.. ఒక గడ్డిపోచ మాత్రమే కొట్టుకుపోయింది అని ఎమ్మెల్యే సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కవితక్కతో సహా వేలమంది కష్టపడితే ఆయన ఎమ్మెల్యే అయిండు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే దొంగల్లో కలిసిండు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతులకు ఆశపడి పోయిండు. ఎమ్మెల్యే బుద్ధి ఇవాళ తెలిసి వచ్చింది. అభివృద్ధి కోసం పోయినా అని సంజయ్ అన్నాడు. జగిత్యాల జిల్లా రద్దు చేస్తా.. మెడికల్, నర్సింగ్ కాలేజీ రద్దు చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నందుకు సంజయ్ కాంగ్రెస్‌లోకి వెళ్లిండా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4500 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినందుకు రద్దు చేయమని పోయావా..? ఏ అభివృద్ధి ఆశించి పోయిండు సంజయ్. ఆయన పోయింది ఒక్కదాని కోసం.. ఇయ్యంకుడి బిల్లులు రావాలి.. ఆయన క్రషర్ ఆగొద్దని పోయిండు. సొంత అభివృద్ధి కోసం పోయిండు.. జగిత్యాల అభివృద్ధి కోసం పోలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హాయాంలోని కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పని చేసిందని అన్నారు. అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్‌తో కొట్లాడి కేసీఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు. 2014లో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారు. తెలంగాణను నడిపియ్యలేకపోతున్నారని చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్ ను పడగొట్టే ప్రయత్నం చేశారు. ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్దంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదు. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరినప్పుడు ఇదే రేవంత్ రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదింటి కల నెరవేరుస్తాం

-బడ్జెట్‌లో నిధుల కేటాయింపు చేయిస్తాం
-అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్,
పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే ఈ పథకాని భద్రాచలం రాములవారి సన్నిధిలో ప్రారంభించామని చెప్పారు.



ఈ ఏడాది పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నామని ఇందుకు అనుగుణంగా వచ్చే బడ్జెట్లో నిధుల కేటాయింపులు కూడా జరుపుతున్నామని వెల్లడించారు. సచివాలయంలో హౌసింగ్ పై ఆయన సమీక్ష నిర్వహించారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 22.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు మంత్రి పొంగులేటి, మొదటి దశలో ఈ ఏడాది నియోజకవర్గానికి 3 వేల500 ఇండ్ల చొప్పున 4 లక్షల16 వేల 500 ఇండ్లు, రిజర్వ్ కోట కింద 33 వేల 500 ఇండ్లు నిర్మించాలని నిర్ణయించామన్నారు.

# హైకోర్టులో కెసిఆర్‌కు ఉక్కెదురు

(మొదటి తరువాయి)

విచారణపై కేసీఆర్ సవాల్ చేశారు. దీనిపై విచారించిన కోర్టు సోమవారం కేసీఆర్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వెలువరించింది. విద్యుత్ కొనుగోలు అవకతవకలపై జ్యుడిషియరీ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిషన్ విచారణను కేసీఆర్ సవాల్ చేశారు. ఇరువైపుల వాదనలూ విన్న న్యాయస్థానం ప్రభుత్వ వాదనలను సమర్థిస్తూ కేసీఆర్ పిటిషన్‌ను కొట్టేసింది. హైకోర్టులో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై మూడు రోజుల ముందే వాదనలు ముగిశాయి. అయితే ఆ రోజున హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి జారీ చేసిన నోటీసులు రద్దు చేయాలని కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. అసలు కేసీఆర్ పిటిషన్‌కు విచారణ అర్హత ఉందా లేదా అనే దానిపై వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది.

# ఢిల్లీలో తొలి కేసు నమోదు

(మొదటి తరువాయి)

వీధి వ్యాపారిపై కొత్త క్రిమినల్ కోడ్‌లోని సెక్షన్ 285 కింద పోలీసులు ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దేశ రాజధానిలో ఒక వీధి వ్యాపారి రోడ్డుపై వాటర్ బాటిళ్లు, గుట్కా, బీడీ, సిగరెట్లు అమ్మడాన్ని పెట్రోలింగ్ పోలీసులు గుర్తించారు. అతడి తాత్కాలిక దుకాణం ఎన్‌డీఆర్ఎస్ సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కింద ఉంది. దానివల్ల రహదారిపై రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో దానిని వేరేచోటుకు తరలించమని అతడికి పోలీసులు పలుమార్లు చెప్పినా ప్రయోజనం లేకపోయింది. దానివల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వీడియో తీసి, కేసు నమోదు చేసినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆ వీధి వ్యాపారిని బిహార్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఇంతకుముందు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు.

# ఎమ్మెల్యే పల్లా అరెస్ట్

(మొదటి తరువాయి)

నాయక్‌ను పరామర్శించేందుకు పల్లా వెళ్లారు. ఈ క్రమంలో ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేసి బొల్లారం పీఎస్‌కు తరలించారు. భారాస ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహా పలువురిని అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. నిరుద్యోగుల డిమాండ్లు పరిష్కరించాల్సింది పోయి.. పరామర్శించేందుకు వెళ్తున్నవారిని అడ్డుకోవడం అప్రమాస్వామికమన్నారు. ఇదేనా మీ ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో హామీలతో ఊదరగొట్టిన నేతలకు నిరుద్యోగుల ఆవేదన ఎందుకు అర్థం కావడం లేదని నిలదీశారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని తక్షణం విడుదల చేయాలని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని భారాస పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

# గవర్నర్ తో సిఎం రేవంత్ భేటీ

(మొదటి తరువాయి)

రాధాకృష్ణన్ సోమవారం కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సిఎం భేటీ అయ్యారు. రానున్న కొన్ని రోజుల్లో కేబినెట్ విస్తరణ ఉండనున్నదన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ముఖ్యమంత్రి గతవారం ఢిల్లీకి వెళ్లి అక్కడ కాంగ్రెస్ ప్రధాన నాయకులతో కేబినెట్ విస్తరణ గురించి చర్చించారని తెలిసింది. ఐదు నుంచి ఆరుగురు మంత్రులను కేబినెట్ లోకి తీసుకోవడం ఖరారయిందని తెలుస్తోంది. మంత్రి పదవులు వస్తాయని చాలా మంది గత ఆరు మాసాలుగా ఎదురుచూస్తున్నారు.రేవంత్ రెడ్డి, ఆయన 11 మంది కేబినెట్ కొలీగులు 2023 డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్రానికి గరిష్ఠంగా 18 మంది మంత్రులు ఉండొచ్చు. ఇదిలావుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నఅసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టనున్న బిల్లుల గురించి గవర్నర్‌కు వివరించారని తెలుస్తోంది.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

(మొదటి తరువాయి)

నేరుగా పెన్షన్ల పంపిణీని ప్రారంభించారు. అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్థులు, లబ్దిదారులతో ఆయన మాట్లాడారు. కొత్త ప్రభుత్వంలో మొదటగా పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. అందరి ఆశీస్సులతో నాలుగోసారి సిఎంగా ప్రమాణం చేశానన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమన్నారు. వారి జీవన ప్రమాణాల పెంపులో మొదటి అడుగు పడిందన్నారు. సమాజమే దేవాలయం అని ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ చెప్పారనీ, ఆయన స్ఫూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదలపై శ్రద్ధ పెడతామన్నారు. అనునిత్యం వినూత్నంగా ఆలోచిస్తామన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం చూడాలన్నదే తన ఆలోచన అన్నారు. దివ్యాంగులకు పింఛను రూ.6వేలు చేశామని, వారికి చేయూతనివ్వడం సమాజం బాధ్యత. నిత్యావసర వస్తువుల ధరలకు క్లళెం వేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు, అధికారులు సచివాలయ సిబ్బందితో పింఛన్ల పింపిణీ తమ వల్ల కాదన్నారు. పంపిణీ చేతకాకపోతే ఇంటికి వెళ్లాలని వారికి ఆనాడే చెప్పానన్నారు. నేడు 1.25 లక్షల మంది సచివాలయ సిబ్బందితో పంపిణీ జరుగుతోందన్నారు. దీనికి వాలంటీర్ల సహాయం కూడా తీసుకోవాలని చెప్పామన్నారు.

# డాక్టర్ దేవుడితో సమానం





**-జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్**
**-జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు.**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
దైవం మనకు కనిపించదు కానీ ధైర్యం నింపుతుంది. వైద్యం మన ఆయుష్షును నిలుపుతుందని, అందుకే వైద్యమే దైవం.. అలాంటి వైద్యం చేసే డాక్టర్ దేవుడితో సమానం అని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా మిర్యాలగూడలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ కి చిరు సన్మానం చేసి వారిని వారి సేవలను కొనియాడి వారిని గౌరవించుకోవడం జరిగింది.ముందుగా డిప్యూటీ డి ఎం హెచ్. ఓ కేస రవి, డాక్టర్ బి.సి రాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జ్యోతి హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ముువ్వా రామారావు, సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు మాట్లాడుతూ డాక్టర్స్ డే విశిష్టతని తెలియజేస్తూ ప్రతి వైద్యుడు కూడా వైద్యంతో పాటు సమాజానికి ఎంతో కొంత సేవ చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ లోని ప్రముఖ వైద్యులు డాక్టర్ బాలాజీ, ఎండి జనరల్ ఫిజీషియన్ అను మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ తులసీరామ్, మెడికల్ ఆఫీసర్ ( ఏరియా హాస్పిటల్ l డాక్టర్ ఇంటూరు శ్రీనివాస్ రెడ్డి ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ రఫీ ఎంబిబిఎస్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ నాగు నాయక్ దంత వైద్య నిపుణులు కంటి వైద్యులు డాక్టర్ వికాస్ ,డాక్టర్ జాఫర్లు పాల్గొనీ డాక్టర్స్ డే విశిష్టతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్ మాట్లాడుతూ జనంతోనే జనయేత్రి జనం కోసం జనయేత్రి అనే నినాదంతో ప్రారంభించిన మా ఫౌండేషన్ కు ప్రతినెల మెడికల్ క్యాంపులకు సహకరిస్తున్న వైద్య బృందానికి పాదాభివందనాలు తెలియజేస్తూ మీ సహాయ సహకారాలు ఇలానే కొనసాగించాలని కోరడం జరిగింది. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్ మాట్లాడుతూ మా సంస్థ అభివృద్ధికి సమాజంలో ఉన్న యువతీ,యువకులు మాతో భాగస్వాములు కావాలని ఆహ్వానిస్తూ సమాజంలో ఉన్న నిస్సహాయులకు వైద్య పరంగా విద్యాపరంగా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి , సాయి, షాహిర్ ,అఖిల్,చరణ్ పాపయ్య శ్రీను నందిని, శ్వేత అంజం, ఫెరోజా ,నౌషీన్, శైలజ మేఘన నాగయ్య భద్రయ్య హుస్సేన్, సిద్ధిక్, మచ్చ వేణు, మస్తాన్, ప్రవీణ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మన క్రమశిక్షణ మనిషిని ఉన్నత శిఖరాలను చేరుస్తుంది



**తరంగాలు న్యూస్ మహబూబాబాద్**
మన క్రమశిక్షణ మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నారు. జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ గా మూడు సంవత్సరాలు విధులు నిర్వహించి పదోన్నతిపై వెళ్తున్న గుఙ్గం అనితకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ వృత్తిపట్ల అంకితభావంతో విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యనందించి ఉత్తమ ఫలితాలు రాబట్టిన భాధ్యతగల వ్యక్తి అనిత అని ఆమె సేవలను కొనియాడారు. గ్రేడ్ 2 ప్రిన్సిపల్ స్థాయినుండి గ్రేడ్ 1 ప్రిన్సిపల్ స్థాయికి ఎదిగి రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం బాలికల కళాశాలకు బదిలీపై వెళ్తున్న అనిత సమాజానికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. తదనంతరం ఆత్మీయులు, కళాశాల సిబ్బంది నడుమ శాలువలు, షీల్డులతో ఘనసత్కారం నిర్వహించారు.ఇంకా ఈకార్యక్రమంలో ప్రస్తుత ప్రిన్సిపల్ దేవులపల్లి రాజేష్, అనితా శ్రీనివాస్మేనకా రామరాజు, కొండబత్తుల ఈశ్వర్, రాంచందర్, ఉపేందర్,. ఎండి అఫ్సర్, సలీం, శివ, షాకిరా, శ్రీలత, స్వరూప, మహేష్, గంగుల రమేష్, స్వప్న, సుజాత, షాహీదా తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వం ఇచ్చిన హామీలలో భాగమైన పెన్షన్ల పెంపును తక్షణమే అమలు చేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి పత్రికల వారితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా పెన్షన్లు 4000 ఇస్తామని చెప్పి అమలు చేసిందని, తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7నెలలు కావస్తున్నా పెన్షన్లను పెంచలేదని ప్రభుత్వం వెంటనే పెన్షన్లు 4000 లకు పెంచి అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్రాలో తెలుగుదేశం ప్రభుత్వం గెలిచిన కొద్ది రోజుల్లోనే పెన్షన్ల పెంపు అమలు చేసిందీ కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచిన వెంటనే అమలు చేస్తామని చెప్పి కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు కావస్తున్నను ఇంకా అమలు చేయకపోవడం హాస్యస్పదంగా ఉందని ఆమె అన్నారు.

## కొరటికల్ పాల ఉత్పత్తి దారుల సొసైటీ ఛైర్మన్,డైరెక్టర్లు ఏకగ్రీవం

**-ఛైర్మెన్ గా చుంచు మల్లయ్య**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కోరటికల్ గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సోసైటి ఛైర్మన్ గా చుంచు మల్లయ్యని డైరెక్టర్లుగా పన్నాల ఎల్లారెడ్డి,కందటి శ్రీనివాస్ రెడ్డి, చామకూర వెంకటయ్య,చిన్నం ముత్యాలు,రంగు మల్లయ్య, పెద్దిరెడ్డి సుధలక్ష్మి,లగ్గాల శంకరయ్య,శ్రీరాముల భవనా ఋషి, కట్టెకోల చిన్న యాదయ్యలని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు కందటి అనంతరెడ్డి, మాజీ పాల సంఘం ఛైర్మన్ శ్రీరాముల భవన ఋషి, మాజీ పాల సంఘం ఛైర్మన్ బోడిగే వెంకటయ్య,బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,పాల సంఘం సెక్రటరీ గజ్జెల్లి వినయ్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, పెద్ది రెడ్డి నారాయణ రెడ్డి, గజ్జెల్లి ఎల్లయ్య, లగ్గాల నరేష్, చుంచు బాలరాజు,చుంచు నాగరాజు,చుంచు లక్ష్మయ్య, చుంచు వీరస్వామి, కొమురెల్లి సత్తిరెడ్డి,మబ్బు సోమయ్య , జిల్లపల్లి నర్సయ్య, ఖమ్మంపాటి నర్సయ్య,కోల నర్సయ్య,బస్వ శంకరయ్య,చిన్నం ముత్యాలు , కోల నర్సయ్య,రంగు సత్యం, లగ్గాల అంజయ్య,గంధశీల మల్లయ్య, బుర్ర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా వైద్య అధికారిని సన్మానించిన ఆశకార్యకర్తలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజు జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశకార్యకర్తలు, ఏఎన్ఎంలు, పీ హెచ్ సీ సిబ్బంది కేక్ కట్ చేయించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## బీర్ల ఐలయ్యకీ మంత్రి పదవి రావాలని శ్రీలక్ష్మీ నరసింహా స్వామికి గిరి ప్రదక్షిణ చేసిన ఆటో కార్మికులు





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ కేంద్రంలోని శ్రీయాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి కొండపైకి వందమంది ఆటో కార్మికులు నడుచుకుంటూ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి రావాలని శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామికి గిరి ప్రదక్షిణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐఎన్టీయుసి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, అధ్యక్షులు గుండు సాయిలు గౌడ్, బాకీ మొగులయ్య, గడ్డమీది దేవేందర్ గౌడ్, కంసాని శ్రీహరి, ఏషమైన నాగరాజ్,ఆటో డ్రైవర్స్ ఆంజనేయులు, సత్యనారాయణ, ఎల్లా గౌడ్, మైసా గౌడ్, మోహన్ నాయక్, శేఖర్, కాల్వపల్లి నగేష్, చాంద్ పాషా, శివ తదితర ఆటో డ్రైవర్స్ పాల్గొనడం జరిగింది.

## మన ఊరు మన ఎమ్మెల్యే

**-కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి.**



**తరంగాలు/తొర్రూరు:**
తొర్రురు మండలం ఫతేపురం గ్రామాన్ని మండల అధికారులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు తెలుసుకొని అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కారాదిశగా సాగాలని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉదేశ్యంతో మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వాలు గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు.ప్రజల సమస్యలను సాధ్యమైన రీతిలో పరిష్కరం చెయ్యాలనే ఉదేశ్యంతో గ్రామాలలో తిరుగుతూ వారి సమస్యలు విని పరిష్కరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పార్టీ శ్రేణులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## దిలావర్పూర్ గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామంలో నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు లింగరాజుపల్లి గ్రామాల మధ్య బిటి రోడ్డు వేయాలి

**-సిపిఎం పోరుబాటలో డిమాండ్.**




**తరంగాలుప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం**
ప్రొద్దుటూరు లింగరాజు పల్లి గ్రామాల మధ్యన ప్రజలకు రైతాంగానికి ఇబ్బందులకు గురి చేస్తున్న మట్టి రోడ్డును వెంటనే బీటి రోడ్డుగా మార్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు.సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 1 నుండి 30వ తేదీ వరకు చేపట్టిన పల్లె పల్లెకు సిపిఎం పోరుబాటకార్యక్రమంలో భాగంగా పొద్దుటూరు గ్రామంలో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు గ్రామంలోని రైతాంగం తమ పొలాల వద్దకు వెళ్లేపొద్దుటూరు-లింగరాజు పల్లి గ్రామాల మధ్యన 3 కిలోమీటర్ల మేర ఉన్న మట్టి రోడ్డు గుంతల మాయమై తీవ్రంగా ఇబ్బందులు గురిచేస్తుందన్నారు నిత్యం ఈ రోడ్డువెంట వందలాది మంది ప్రజలు,రైతులు ప్రయాణంచేస్తుంటారని వెంటనే మట్టిరోడును బీటీ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు.అదేవిధంగాప్రొద్దుటూరు నుండి వర్కట్ పెల్లికి వెళ్లే మూసి వంతెనపై గల తాత్కాలిక బ్రిడ్జిపై నూతన బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రొద్దుటూరు నుండి వర్కట్ పల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్,చేశారు.గ్రామంలో అనేకమంది పేదలకు నేటికీ రేషన్ కార్డులు లేవని గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వక పోవడంతో తమ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డులు లేని కుటుంబాల అందరికీ నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ప్రొద్దుటూరు నుండి భీమ లింగం వరకు భీమ లింగం కాల్వ కట్టపై గల మట్టి రోడ్డు అధ్వానంగా మారిందని పొద్దుటూరు నుండి భీమలింగం వరకు రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కోరారు. ప్రొద్దుటూరు గ్రామంలో గల ఏనె గుట్టను ప్రభుత్వం తొలగించి రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఈర్లపల్లిముత్యాలు,మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ, సిపిఎం శాఖ కార్యదర్శి పలుసం లింగం, సిపిఎం శాఖ సహాయ కార్యదర్శి పెద్ద బోయిన నరసింహ,నాయకులు గడ్డం సుదర్శన్,బత్తుల పురుషోత్తం,నర్సింహ,ముత్యాలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఆహ్వానం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సత్తుపల్లి జూలై 3 న బుధవారం నాడు ఉదయం 09:30 గంటలకు సత్తుపల్లి పట్టణం లో జెవిఆర్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం వుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్,ప్రకృతి కవి ప్రజా కవి జయరాజు, అటవీ శాఖ, సత్తుపల్లి మున్సిపల్ శాఖ, సత్తుపల్లి సింగరేణి సంస్థ,పోలీస్ శాఖ,అన్ని ప్రభుత్వ శాఖ ఉద్యోగులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటారు.కావునా ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చెయ్యగలరని సత్తుపల్లి నియోజకవర్గం ఏం ఎల్ ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆహ్వానం పలుకుతున్నారు.అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయ్రదం చేయవలసినదిగా కోరుతున్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల పైన విద్యాశాఖ అధికారులు (తనిఖీలు)పర్యవేక్షణ చేపట్టాలి

**-తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు కొరకొప్పుల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రైవేటు విద్యా సంస్థలపై పర్యవేక్షణలు నిర్వహించాలని ప్రైవేటు టీచర్స్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు డిమాండ్.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యా సంస్థల పైన సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని విద్యా శాఖకు విరుద్ధంగా పనిచేసే ప్రైవేట్ విద్యా సంస్థల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలనీ అన్నారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ,జిల్లాలో చాలా స్కూల్స్ లో ప్రైవేట్ టీచర్స్ కు స్టాఫ్ రూమ్ లేదని,చాలా విద్యాసంస్థలు నిబంధనలు పాటించట్లేదని చాలాసార్లు విద్యాశాఖ అధికారులకు పలు ఫిర్యాదులు అందించిన నేటి వరకు వాటిపై చర్య తీసుకోలేదని అన్నారు.జిల్లాలో సుమారు 80 శాతం ప్రైవేట్ స్కూల్స్ లో పిఎఫ్, ఈఎస్ఐ,ఇంక్రిమెంట్లు ,గ్రాడ్యుటీ సౌకర్యాలు లేవని ప్రైవేటు టీచర్స్ ను బానిసలాగా చూడడంతో పాటు వాళ్ళతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, కొన్ని కార్పొరేట్ స్కూల్లో టీచర్ల దగ్గర అగ్రిమెంట్లు, ప్రాంసరీనోట్లు,తీసుకొని ఉద్యోగాలు ఇవ్వటం నేరమని తెలిసి కూడా యాజమాన్యాలు అదే పని చేస్తున్నారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే ప్రైవేట్ స్కూల్స్ పైన అట్టి ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం పైన తక్షణమే చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను కోరారు. అంతేగాక ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడిచి ప్లే స్కూల్స్ పైన చర్యలు తీసుకొని,వాటిని తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి చౌహాన్ చౌదరి, జి రాజశేఖర్,బి.రమణ ఎం. శ్రీనివాస్,సిహెచ్ సుధాకర్,బి.వినోద్ కుమార్, సాధన,లావణ్య ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**-అందజేసిన బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గ**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివాజీ యువజన సంఘంసభ్యులు,బీజేపీ కార్యకర్త జోర్క వెంకటేశం గత కొంతకాలంగాఅనారోగ్య కారణాలతో ఒక కాలు తీసివేయడం జరిగింది.ఈవిషయం తెలుసుకున్న బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ వారిని పరామర్శించి వారికి 10,000/పది వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోళ్ళ సుదర్శన్,బిజెపి జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య,బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,బిజెపి మండల ఉపాధ్యక్షులు డోగుపర్తి సంతోష్ దయ్యాల వెంకటేష్, కార్యదర్శి మందుల నాగరాజు,బీజేవైఎం భువనగిరి అసెంబ్లీ కోకన్వీనర్ బుంగమట్ల మహేష్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రేగూరి అమరేందర్,మైసోల్ల మచ్చగిరి,బీజేవైఎం మండలాధ్యక్షులు రంజిత్ రెడ్డి కీర్తి వెంకటేశం,మాటూరి శివకుమార్,బర్లమల్లేష్,గుండాసందీప్,కుమార్,రేగుశ్రీధర్ఆవనగంటిశివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**-సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువల సందర్శన**
**-పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్ష**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు మహబూబాబాద్ జిల్లా తొడేళ్లగూడెం వద్ద సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువను పరిశీలిస్తారని పేర్కొన్నారు. 10 గంటలకు ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం చేరుకొని సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింక్ కెనాల్ ఆకేరు జలధారను సందర్శిస్తారని తెలిపారు. 11 గంటలకు దమ్మాయిగూడెంలో సొరంగ ప్రవేశ భాగాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. 11:30 గంటలకు బీరోలు కెనాల్ సొరంగ ఆడిట్ ను పరిశీలిస్తారని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచి మండలం పోచారం కెనాల్ సొరంగ నిష్క్రమణ భాగాన్ని, మధ్యాహ్నం 1:30 గంటలకు నర్సింహులగూడెం గ్రావిటీ కెనాల్ ను పరిశీలిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుంచి కూసుమంచి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, నియోజకవర్గంలోని మండల అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. కావున మంత్రి పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా

## వైద్య అధికారిని సన్మానించిన టీజేయూ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్య దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే) సందర్భంగా తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ (టీజేయూ) ఆధ్వర్యంలో వైద్య అధికారి డాక్టర్ విలియం కేరి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీజేయూ మండల గౌరవ అధ్యక్షుడు నోముల రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన పిఈటీలు

**-పీఈటీలలో రోస్టర్ విధానం పాటించకపోవడంతో వల్ల నష్టపోయామని,సవరించాలంటు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందించిన పీఈటీలు.**



**తరంగాలు/ మహబూబాబాద్ :**
మహబూబాబాద్ జిల్లాలో పీఈటీల నుండి రోస్టర్ విధానం పాటించకపోవడం వల్ల ప్రమోషన్లు ఎస్సీ ఉమెన్ ,ఎస్టీ ఉమెన్ అలాట్ విషయంలో అన్యాయం జరిగిందని ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ నుండి ఫిజికల్ డైరెక్టర్ గా ప్రమోషన్ ఇచ్చిన సందర్భంలో మహబూబాబాద్ జిల్లాలో రిజర్వేషన్ రోస్టర్ ను పాటించకపోవడం వల్ల ఎస్సీ,ఎస్టీ మహిళలకు అన్యాయం జరిగిందని ఇక్కడ (22) ఎస్సి ఉమెన్ దగ్గర ఎస్సి(మెన్)కు 2,ఎస్టి (ఉమెన్) లో (8) దగ్గర ఎస్టి (మెన్)కు ఆర్డర్ ఆఫ్ మెరిట్ ప్రకారంగా ఇవ్వక పోవడం వలన రోస్టర్ పాయింట్ 2(ఎస్సి) ఉమెన్ (8) ఎస్టఉమెన్,22(ఎస్సీ) ఉమెన్, 33(ఎస్టి) ఉమెన్ నలుగురికి అన్యాయం జరిగిందని ఇందువల్ల మేము కోరుకున్న ఫస్ట్ ప్రియారిటి ఆప్షన్స్ జంప్ అవడం వలన దూర ప్రాంతాలకు వెళ్లడం జరిగింది.దీనిని పున:పరిశీలించి మాకు న్యాయం చేయగలరని జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి కార్యక్రమంలో తమ వినతి పత్రాన్ని అందజేసిన పీ ఈ టీ లు కే.సునీత, బి.జ్యోతి,ఈ.సునీత,జే.సారమ్మ తదితరులు కలిసి కలెక్టర్కు విన్నవించుకున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# కలెక్టర్ ప్రావీణ్య కు ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి

**-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ,ఫీజు రీయంబర్సుమెంట్ నిధులు విడుదల చేయాలి**



**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ :**
రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజు రీయంబర్సుమెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య కు ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరు ప్రణీత్ గౌడ్, భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 7 వేల కోట్ల రూపాయల పైచిలుకు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. నిధులు ఇవ్వకపోవడం ద్వారా గత మూడు సంవత్సరాలుగా 2021 -2022 విద్యా సంవత్సరంలో సగం బకాయిలు.. 2023- 2024. మొత్తం బకాయిలు విడుదల కావాల్సి ఉందన్నారు. దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా సహాయకారదర్శి కాసరబోయిన రవితేజ , జిల్లా సమితి సభ్యులు అఖిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యానికేతన్ స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలి

**-ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**
**-ఏఐఎఫ్డిఎస్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ స్కూల్ పర్మిషన్ రద్దుచేసి,యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తెలుసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమఖ్య ( ఏ ఐ ఎఫ్ డి ఎస్) ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో శ్రీ విద్యానికేతన్ స్కూల్ పేరు మీద పర్మిషన్ ఉన్నప్పటికీ శ్రీ ఆదర్శ వాణి పేరు మీద నడిపిస్తున్నారని, అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్య పుస్తకాల రేట్లు పెంచి అమ్ముతున్నారని ఆన్నారు. ఐఐటి,మెడికల్ పర్మిషన్ లేకుండా పాఠశాలల్లో ఫీజుల దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు .వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో నడుస్తున్న శ్రీ విద్యానికేతన్ స్కూల్ పై విచారణ చేసి యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్,జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, గ్రేటర్ వరంగల్ నాయకులు పోలబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా పనిచేస్తా







**-నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా**
**-దేవుని సన్నిధిలో హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కడియం**
**-శ్రీ భవాని శంకర దేవాలయం పంచ వార్షిక మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**తరంగాలు/ జఫర్గఢ్:**
వచ్చే నాలుగు సంవత్సరాలలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునే విధంగా ఏవిధమైన పొరపాటు చేయకుండా, అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా పని చేస్తానని దేవుని సన్నిధిలో హామీ ఇస్తున్నాని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. సోమవారం జఫర్గఢ్ మండలం తిడుగు గ్రామంలో శ్రీ భవాని శంకర దేవాలయం పంచ వార్షిక మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ భవాని శంకర భగవాన్ ఆశీస్సులు ఎల్లప్పుడూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలపైన, తిడుగు గ్రామ ప్రజలపైన ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ దేవుని ఆశీర్వాదంతో మీ అందరి ఆశీర్వాదంతో నేను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను, అలాగే పార్లమెంట్ ఎన్నికలలో డాక్టర్ కడియం కావ్య ఎంపీగా గెలిపించారు. నేనే కాకుండా నా కుటుంబం మొత్తం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. తిడుగు గ్రామానికి సంబదించి ఒక ప్రధాన సమస్య ఉన్నది. గర్నేపల్లి నుండి తిడుగు, సాగరం మీదుగా జఫర్గఢ్ మెయిన్ రోడ్ కు వెళ్లే రోడ్డు చాలా అద్వానంగా ఉన్నదని రాబోయే 6నుండి 9నెలలో డబుల్ రోడ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. దింతో పాటు తిడుగు గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు, అవసరమైన సిసి రోడ్లు మంజూరు ఇస్తానని వివరించారు. తిడుగు గ్రామంపై ప్రత్యేక దృష్టితో నా శక్తి మేరకు అధిక నిధులు వెచ్చించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. తిడుగు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, చక్కని పంటలతో ఉండే విధంగా ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ సుదర్శన్, జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్ మండల అధ్యక్షులు ఐలేయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య, జిల్లా నాయకులు రాజేష్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్లు బిక్షపతి, రాజు, మనోజ్ రెడ్డి, నల్లతీగలాభాష, ఎంపీటీసీ సంధ్య శ్రీనివాస్ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంకి బాలుల జనరల్ సంక్షేమ వసతి గృహం ఏర్పాటు చేయాలి

**-సంక్షేమ వసతి గృహ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐ వినతి.**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ,జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజుమాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రానికి బాలుల జనరల్ సంక్షేమ వసతి హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు గతంలో వలిగొండ మండల కేంద్రంలో ఎస్సీ,బీసీ హాస్టల్ 10వ తరగతి వరకు ఉన్న ప్రస్తుత ఎత్తివేయడం జరిగింది. మండల కేంద్రానికి పాఠశాల దశ నుండి ఇంటర్మీడియట్ వరకు చాలామంది విద్యార్థులు వస్తా ఉన్నారు. విద్యార్థులు ఉండడానికి హాస్టల్లో లేక కిరాయి ఇండ్లలో ఉండే చదువుల రిత్యా చదువుకోవడం జరుగుతా ఉందన్నారు, ప్రభుత్వం వెంటనే వలిగొండ మండల కేంద్రంకి జనరల్ సంక్షేమ హాస్టల్లో మంజూరు చేసి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యంకల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ మండల సహాయ కార్యదర్శి వేములకొండ వంశీ,కట్ట వినయ్ పబ్బు ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మలరామరం మండలంలోని పలు గ్రామాల్లో ఓపెన్ జిమ్ లకు శంకుస్థాపన చేసిన జడ్పీ చైర్మన్





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలంలో సోమవారం రోజు సోలిపేట, ప్యారారం, మల్యాల గ్రామాల్లో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి (ఒక్కోక్క గ్రామానికి 3లక్షల రూపాయలు)ఓపెన్ జిమ్ లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీమ్ముల సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాల నర్సింహ, ఎంపీటీసీ మైలారం ఈదమ్మ, మాజీ సర్పంచ్లు రవిందర్ రెడ్డి,నవీన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మండల నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడలోజాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా ప్రాణాలు రక్షిస్తున్న ప్రతి డాక్టర్ కి మా ధన్యవాదాలు అంటూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించిన సభలో పట్టణానికి చెందిన సీనియర్ డాక్టర్లను అపోలో రీచ్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో మహానగరాలకే పరిమితమైన కార్పొరేట్ వైద్య సేవలను మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలకు అందజేసేందుకు ఇక్కడ గత రెండు సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. సామాన్యులకు మెరుగైన వైద్యం అందుబాటు ధరలోనే అందిస్తున్నామని తెలిపారు. అధునాతన వైద్య పరికరాలతో సులభతరమైన చికిత్స విధానాలతో ప్రజల మన్ననలు పొందేందుకు ప్రయత్నిస్తామన్నారు. త్వరలోనే ఆరోగ్యశ్రీ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అపోలో రీచ్ హాస్పిటల్ మేనేజింగ్ చైర్మన్ తిరునగరు శ్రవణ్, అడ్మినిస్ట్రేటర్ చలగిరి, మెడికల్ హెడ్ భరత్ ,నాగేందర్ మరియు పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ, సర్టిఫికెట్లు పంపిణీ

**-మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ స్వామి రామనందతీర్థ ఇనిస్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ 09వ వార్డు కమిటీ హాల్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణలో భాగంగా 30 మంది మహిళలకు కుట్టు మిషన్ నేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మున్సిపల్ చైర్మన్ భార్గవ్ , నాగలక్ష్మి భార్గవ్ సర్టిఫికెట్లను అందజేశారు.

# పేరుకే పెద్దాసుపత్రి






## -వసతులు లేవు సిబ్బంది లేరు అరకొర సేవలు -కొడారి వెంకటేష్‌సామాజిక కార్యకర్త.





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గ**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కొరతతో, సౌకర్యల లేమితో, అరకొర సేవలతో పేరుకే పెద్దాసుపత్రి గా ఉందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు.సోమవారం ఆయన జిల్లా ఆసుపత్రిలోని సౌకర్యాలు,సిబ్బంది, సేవలను పరిశిలించిన అనంతరం ఆయన మీడియాతోమాట్లాడారు.భువనగిరి జిల్లా ఆస్పత్రిలో ముఖ్యంగా ఎక్స్ రే డిపార్ట్మెంట్ లో మిషన్ చెడిపోయి సుమారు ఒక సంవత్సరం కావస్తున్నా దానిని బాగు చేయకుండా,డైరెక్టుగా ఎక్స్ రే తీస్తున్నారని,దీంతో రేడియాజిస్ట్ లకు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అయ్యే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.ప్రతి రోజూ కేవలం 10 నుంచి15 మంది వరకే ఎక్స్ రే సేవలు అందిస్తున్నారని,కానీ జిల్లా ఆస్పత్రికి రోజుకు సుమారు 40 నుంచి 50 మంది ఎక్స్ రే తీయించుకోవడానికి వస్తున్నారని ఆయన తెలిపారు.జిల్లా ఆస్పత్రిలో మరియు టీ హబ్ లో మరియు ఎమర్జెన్సీ లో మొత్తం కనీసం ఆరుగురు రేడియోలాజికల్ టెక్నీషియన్స్ ఉండాలి. కానీ ప్రస్తుతం ముగ్గురు మాత్రమే పని చేస్తున్నారని ఆయన అన్నారు.అలాగే ఈ సీ జీ టెక్నీషియన్స్ కనీసం ఇద్దరు ఉండాలి,కానీ ఒక్కరూ కూడా లేరని రేడియాలజిస్ట్ లతోనే ఈ సీ జీ తీయడానికి ఉపయోగిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ సీ జీ హాల్లో,ఎక్స్ రే హాల్లో తప్పనిసరిగా ఏసీ ఉండాలి కానీ ఏసీ ఉన్నా,అది పని చేయడం లేదని, ప్రస్తుతం పని చేస్తున్న టెక్నీషియన్స్ కి తప్పనిసరిగా టీ ఎల్డీ భ్యాడ్జెస్( రేడియేషన్ నమోదు తెలిపే పరికరం ) ఉండాలి , కానీ ఆసుపత్రిలో వాటి ఊసే లేదు.రోజుకు 24 గంటలు పనిచేసే టెక్నీషియన్స్ ఉపయోగించుకోవడానికి మరుగుదొడ్లు సైతం లేవంటే ఆసుపత్రి పరిస్థితి మనకు అర్థం అవుతుందని ఆయన అన్నారు.అటు ఎమర్జెన్సీ లోనూ,ఇటు టీ హబ్ లోనూ మరియు జిల్లా ఆసుపత్రిలోనూ ఉన్న టెక్నీషియన్స్ తోనే పని చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు. వేలాది రూపాయలు ఆసుపత్రి నిర్వహణకు మంజూరైనా,కనీస వసతులుకల్పించకపోవడంలోనూ సిబ్బందిని నియమించడంలోనూ, రోగులకు మెరుగైన వైద్యం అందించడం లోనూ అధికారులు పూర్తిగావిఫలమయ్యారని ఆయన ఆరోపించారు. భువనగిరి ఎమ్మెల్యే కుటుంబ అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే,జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి లు తక్షణమే స్పందించి, తగిన సిబ్బందిని నియమించాలని, సౌకర్యాలు మెరుగు పరచాలని,రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

# పాత చట్టాల అమలుకై ఆర్డిఓ కి వినతి

**-మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్)**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**

మిర్యాలగూడ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా భారత మిర్యాలగూడ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, యంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి సైదమ్మ, యంసిపిఐ (యు) జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ ప్రజలైన శ్రామిక వర్గం రైతులు, యువత ,విద్యార్థులు, ఆదివాసులు, మహిళలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు .నాలుగు లేబర్ కోర్టులను ఉపసంహరించి కార్మికలకు గతంలో ఉన్న హక్కులను రక్షించడానికి పాత చట్టాలను అమలు చేయాలని 2024 జులై 1 నుండి అమలు కానున్న నూతన క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని రాజ్యాంగబద్ధమైన పౌరహక్కులను హరిస్తున్న యూఏ పిఏ వంటి నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని జాతీయ చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఎన్నికలలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చేర్చాలని ప్రజా వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. అగ్ని వీరు పథకాన్ని ఉపసంహరించుకోవాలని ఆర్మీ రిక్రూట్మెంట్ లో పాత వ్యవస్థను కొనసాగించాలన్నారు. ఆదివాసుల గిరిజనుల పర్యావరణం సహజ వనరుల పరిరక్షణకు అటవీ సవరణ చట్టం 2022ను ఉపసంహరించుకోవాలన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ మొదలైన ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మడం ఆపివేసి కొత్త ప్రభుత్వం రంగ పరిశ్రమలు స్థాపించాలని ప్రతి కార్మికుడికి నెలకు 30వేల రూపాయల కనీస వేతనం అమలు చేయాలని కోరారు.రైతులు ఏడాది పొడవునా చేపట్టిన నిరసన విరమించే సమయంలో 2021 డిసెంబర్లో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విభజన చట్టంలో ఇచ్చిన హామీలలో భాగంగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, బడుగు బలహీన వర్గాల దళితులు గిరిజనులు మహిళలపై దాడులు అత్యాచారాలను అరికట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే నిజాంబాద్ జిల్లా బోధనలో గల నిజం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు)నాయకులు చంద్రకళ ,జ్యోతి, మచ్చ నాగయ్య, దోరేపల్లి సైదులు, అమరవరం మల్లయ్య ,మోహన్, సుకన్య ,ఎల్లమ్మ ,మౌనిక, సందీప్ ,దైద వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో క్లాస్ రూమ్స్, టాయిలెట్స్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తరంగాలు /మహబూబాబాద్**

సోమవారం రోజున జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో బాగంగా కేసముద్రం హై స్కూల్, ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ స్కూల్, అలాగే కల్వల గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్,గూడూరు మండల్ సీతనగర్ ఆశ్రమ పాఠశాలనుతనిఖీ చేసారుఈ తనిఖీలలో పిల్లల తరగతి గదులు, చుట్టూ పరిసరాలను పరిశీలించారు. తెలంగాణ మోడల్ స్కూల్స్ కాల్వలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠశాల పరిస్థితులను , విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల క్లాస్ రూమ్స్ లు అలాగే టాయిలెట్స్, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రస్తుతం వర్ష కాలంలో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గూడూరు సి హెచ్ సి ని విజిట్ చేశారు. అధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.ఈ ఆకస్మిక తనిఖీలు కే సముద్రం తాసిల్దార్ దామోదర్, గూడూరు తాసిల్దార్ స్వాతి బిందు సంబంధిత అధికారులు ఉన్నారు.

# డాక్టరేట్ పొందిన శ్రీనివాస్ కు బీసీ సంఘం ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఘన సన్మానం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన ర్యాకల శ్రీనివాస్ గత 14 సంవత్సరాలు ఎలక్ట్రిసిటీలో విభాగములో ఉద్యోగం చేసి ఉద్యోగానికి రాజీనామా చేసి అనంతరం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని ఒక దృఢ సంకల్పంతో దాదాపుగా పది సంవత్సరాలపాటు అనేక సామాజిక కార్యక్రమాలు, విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం, నిరుపేదలకు ఆర్థిక సహాయం, పెళ్లిళ్లకు సహాయం చేయడం గ్రామము మండలము జిల్లాలో ఏ సమస్య తన దృష్టికి వెళ్లిన తన వంతుగా సహాయం చేసి ఒక మంచి మార్గదర్శకుడుగా సమాజ సేవకులుగా గుర్తింపు పొందినటువంటి వ్యక్తి ర్యాకల శ్రీనివాస్. ఈ సమాజసేవను గుర్తించి ఇటీవల తమిళనాడులోని హొసూరుకు చెందిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చరర్స్ అకాడమీ యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టరేట్ శ్రీనివాస్ కు అందజేశారు. సోమవారం రోజున వారిని బీసీ సంఘం విద్యుత్ ఉద్యోగస్తులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ అనేక ప్రశంసలు పొందాలని జాతీయస్థాయిలో మంచి గుర్తింపుని తెచ్చుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మురళి, నరేష్, బాల నరసింహ, శ్రీనివాస్, సురేందర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# తెలంగాణ ముదిరాజ్ సమాజ్ పోస్టర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన అఖిల భారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు భవాలియ**
**-ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి,ముదిరాజ్ సమాజ్ సంఘం నిత్యం పోరాటం చేస్తుంది**
**-తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్**







**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** డిల్లీలో అఖిల భారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు భవాలియ చేతుల మీదుకు తెలంగాణ ముదిరాజ్ సమాజ్ సంఘం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భం గా తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో ముదిరాజ్ లు రాజకీయంగా , ఆర్థికంగా ,సామాజికంగా వెనకబడ్డారు, ముదిరాజ్ సమాజం మీద పార్టీలు చిన్న చిన్న చూపు చూస్తున్నాయి అని అన్నారు. ముదిరాజ్ ల అభివృద్ధికి , ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి, ముదిరాజ్ సమాజ్ సంఘం నిత్యం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ ముదిరాజ్ సమాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి





**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రఘునాధపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమీక్షలో మంత్రి రెవిన్యూ, విద్యుత్, వ్యవసాయం, విద్య, పంచాయతీ రాజ్, వైద్యం, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, స్త్రీ-శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ, పశు సంవర్ధక, ఎక్సైజ్, తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. ధరణిలో 250 పెండింగ్ ఫైళ్లు ఉన్నట్లు, వారంలోగా అన్ని ఫైళ్లను పరిష్కరించాలన్నారు. పోడు భూముల సమస్యలు రెవిన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. మండలంలో ఎన్ని ఇండ్ల పట్టాలు ఇచ్చినది, ఎంతమంది ఇండ్లు కట్టుకున్నది, ఎంతమంది ఇతరులకు అమ్మినది పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. చెరువు శిఖం భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ కు సంబంధించి స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ అప్ గ్రేడ్ చర్యలు చేపట్టి, విద్యుత్ సరఫరా నాణ్యతతో చేయాలన్నారు. మండలంలో అవసరమైన బిటి రోడ్లు, ప్రస్తుత మున్న బిటి రోడ్ల రేనివల్ పనులు పూర్తి చేయాలన్నారు. ఎన్ని డొంక రోడ్లు అడుగుతున్నారు, నిర్మాణానికి ఎంత ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మొక్కలు నాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, విస్తరణ తొలగించాల్సి రావడం, విద్యుత్ తీగల క్రింద నాటడం, తొలగించాల్సిన పరిస్థితిని నివారించాలన్నారు. మండలంలో విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా వున్నట్లు, లాభదాయక వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వెదజల్లే పద్ధతిని రైతులు పాటించేలా చూడాలన్నారు. పామాయిల్ పెంపకాన్ని ప్రోత్సహించాలని, మొక్కలు వేసుకున్న వారికి సబ్సిడీ వెంటనే అందజేయాలని అన్నారు. కూరగాయలు పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. కూరగాయల మార్కెటింగ్ కు ఏసీ వాహనాలు అందజేయాడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో రూ.55 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణ లక్ష్యాన్ని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. మండలంలో 51 పాఠశాలలు ఉన్నట్లు, 3101 మంది విద్యార్థులు ఉండగా, పాఠ్యపుస్తకాలు, ఒక జత యూనిఫామ్ అందజేసినట్లు తెలిపారు. మరో యూనిఫామ్ జత త్వరితగతిన అందజేయాలన్నారు. స్వంత అంగన్వాడీలకు భవనాల నిర్మాణం కొరకు స్థల కేటాయింపు చేయాలన్నారు. అన్ని అంగన్వాడీలకు మిషన్ భగీరథ నీరు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని మంత్రి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. కిడ్నీ సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు, దీనిపై న8నివేదిక సమర్పించాలన్నారు. 4 లేన్ల రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, మీడియన్లలో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. అన్ని గ్రామాల్లోని ఓహెచ్ఎస్ఆర్ లకు మిషన్ భగీరథ నీటి సరఫరా అందేలా చూడాలని, క్లోరినేషన్ ప్రక్రియ క్రమం తప్పకుండా చేయాలని ఆయన తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్సీ నిర్మాణంలో వేగం పెంచాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పశువులకు వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాలని, పశు వైద్యులు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. గొర్రెల అభివృద్ధి పథకం క్రింద ఎన్ని యూనిట్లు ఇచ్చినది, ఆ యూనిట్లతో గొర్రెలు ఎంత పెరిగింది నివేదిక సమర్పించాలన్నారు. శాఖలు చేపట్టుతున్న పనులు, పనుల పురోగతి, ఎంతకాలంలో పనులు పూర్తయ్యేది సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో రఘునాధపాలెం ఎంపిపి భూక్యా గౌరీ, జెడ్పిటిసి మాలోతు ప్రియాంక, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, ఎఫ్ఆర్ఓ రాధిక, సిడిపిఓ కవిత, వైద్యాధికారి డా. బాలకృష్ణ, ఐటిడిఎ డిఇ రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియబర్స్మెంట్ విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** సోమవారం రోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఉర్సుగుట్ట ఎస్ఎఫ్ఐ ఆఫీస్ నందు ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన తర్వాత విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు అవుతున్నప్పటికీ ఇంటర్మీడియట్ డిగ్రీ చదువుతున్న విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7900 కోట్లు బకాయిలు పెండింగ్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోందని పై చదువుల కోసం విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్కాలర్ షిప్ ఫీజు రియబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను ఆర్థికంగా నష్టం చేస్తున్నదని వారు అన్నారు ఇప్పటికైనా బకాయిలు విడుదల చేయాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ పెంచాలని అన్నారు. స్కాలర్షిప్ తో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని అన్నారు లేని యెడల పెద్ద ఎత్తున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పై చదువులకు వెళుతున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రకరకాల పేర్లతో స్టేషనరీ టెక్స్ట్ బుక్స్ యూనిఫామ్ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు కళ్యాణ్, వినోద్, రాహుల్, మహేష్, నిక్షిప్త, సమీర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యా చికెన్ సెంటర్ ప్రారంభం


**-ప్రారంభించిన తొర్రూర్ కౌన్సిలర్లు**



**తరంగాలు న్యూస్ తొర్రూర్...** తొర్రూరు మండల కేంద్రంలో టిఎస్ఆర్టిసి సమీపంలో ఆధ్య చికెన్ సెంటర్ ప్రారంభమైంది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో సోమవారం బీసు విష్ణు వర్దన్ గౌడ్ యొక్క ఆధ్య చికెన్ సెంటర్ ను తొర్రూరు కౌన్సిలర్లు చెన్నమనేని శ్రీనివాస్ మరియు మాలోత్ శంకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొర్రూర్ కౌన్సిలర్లు శ్రీనివాస్ మరియు శంకర్ మాట్లాడుతూ బీసు విష్ణువర్ధన్ గౌడ్ ప్రారంభించిన ఆధ్యా చికెన్ సెంటర్ ను తొర్రూర్ పట్టణంలో ప్రజలు అందరూ ఆదరించాలని అదేవిధంగా రిటైల్ గా హెూల్సేల్ గా చికెన్ కూడా సప్లై చేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిఆర్ రిపోర్టర్ గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, దిశా రిపోర్టర్ రాజు, అమ్మ న్యూస్ రిపోర్టర్ రమేష్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**తరంగాలు న్యూస్ /మహబూబాబాద్** గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పీ సీఈవో నర్మద గార్లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో (161) దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. అందులో వ్యవసాయ శాఖ, డిఆర్డిఓ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ శాఖ నుంచి అధికంగా దరఖాస్తులు వచ్చాయని, గ్రీవెన్స్ దరఖాస్తులను పరిశీలించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేయడం జరిగింది. సమస్యల పై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు విలున్న దరఖాస్తులను. త్వరగా పరిష్కరించి, పరిష్కరించుటకు వీలు లేని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తు దారునికి వివరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు స్వాంతన అందించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** లైంగిక దాడులకు గురైన బాధితులకు స్వాంతన అందించాల్సిన బాధ్యత భరోసా కేంద్రం పై ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. భరోసా కేంద్రం నాల్గవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ రంగంపేట్ లోని భరోసా కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వారోత్సవ వేడుకలకు హాజరయి భరోసా కేంద్రం అధికారులు, సిబ్బందితో కల్సి కేక్ కట్ చేశారు. అనంతరం భరోసా కేంద్రం తీరును తెలుసుకోవడంతో పాటు భరోసా కేంద్రం పరిసరాలను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులకు సిపి చేతుల మీదుగా ప్రభుత్వం మంజూరు చేసిన నష్ట పరిహారం చెక్కులు, కుట్టు మిషన్లుఅందజేశారు. అనంతరం షీ టీం పోలీస్ స్టేషన్ పోలీస్ కమిషనర్ సందర్శించి ఇక్కడ సిబ్బంది పనితీరు ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం భరోసా కేంద్రం ఇన్స్పెక్టర్ సువర్ణ, షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత, ఎస్ ఐ మంగా,భరోసా, షీ టీం విభాగాలకు చెందిన ఎస్. ఐ లు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఉద్యమాల్లో రాణించాలి


## -ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీ ఎన్నిక పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో 2024 నూతన కాలేజీ కమిటీలు వేయడం జరిగింది. ఈ యొక్కకమిటీ నిర్వహణ కార్యక్రమానికి మడికొండ ప్రశాంత్ మండల అధ్యక్షులు, బొజ్జ హేమంత్ జిల్లా కమిటీ సభ్యులు, బొచ్చు ఈశ్వర్ పట్టణ అధ్యక్షులు కార్యక్రమానికి పాల్గొని కమిటీలను నిర్వహించారు ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా మల్లెల యశ్వంత్, ఉపాధ్యక్షులుగా సౌమ్య, కార్యదర్శిగా రాజేష్, ఉప కార్యదర్శి శ్యామ్ లను కాలేజీ కమిటీ ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు మండల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాలు క్యాంపుపై రూరల్ ఎస్సై దాడి పలువురి అరెస్ట్

## -రూరల్ ఎస్సై నరేష్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
శ్రీనివాస్ నగర్ దుబ్బ తండ గ్రామ శివారులో గల గురుకుల పాఠశాల వెనకాల గల చెట్ల కింద కోడిపందాలు ఆడుతున్నారని తెలిసి మిర్యాలగూడ రూరల్ ఎస్సై తన యొక్క సిబ్బందితో కలిసి వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా వారు అక్కడినుండి పారిపోతుండగా అందులో ముగ్గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. వారిని విచారించగా వారి పేర్లు పేర్లు 1. కటారి గోపికృష్ణ తండ్రి వేణుగోపాల్, 2. మానిపాటి సుంకయ్య తండ్రి నడిపి లింగయ్య మరియు 3. ఎస్.కె బడే సాహెబ్ తండ్రి మోర్ది సాహెబ్ గా తెలిసినది మరియు వారి వద్ద నుంచి ఒక కోడిపుంజు, నాలుగు మొబైల్ ఫోన్స్, నాలుగు బైకులు ఒక ఆటో మరియు 2900 రూపాయలు స్వాధీన పరుచుకోని వారిపై కేసు నమోదు చేయనైనది

# భవిత కేంద్రమును తనిఖీ చేసిన జిల్లా సమన్వయకర్త



**తరంగాలు-వనపర్తి**
వనపర్తి జిల్లాకేంద్రం లోని భవిత కేంద్రంను జిల్లా సమన్వయకర్త యుగంధర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమన్వయకర్త యుగంధర్ భవిత కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించి ఈ సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని, ఫిజియోథెరపీ ,స్పీచ్ థెరపీ క్యాంపుకు హాజరైన విద్యార్థుల వివరాలు, భవిత పిల్లల ఎన్రోల్మెంట్ పెంచాలని, ఇంటివద్ద విద్య కార్యక్రమాన్ని కొనసాగించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి భవిత కేంద్రంలో పిల్లల యొక్క ప్రొఫైల్, %×జ్యూ% లను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అనంతరం భవిత కేంద్రంలో గల పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో %×జు౯ా% లు ఉదయ్, ఉమ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలి





## -అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల నుండి బోడ సక్రియా, తనకు పుట్టకోట గ్రామంలో సర్వే నెం. 39 లో 12 కుంటల భూమి ఉన్నట్టు, పాస్ బుక్ ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ ని అదనపు కలెక్టర్ చర్యలకై ఆదేశించారు. పెనుబల్లి మండలం చౌడవరం నుండి గుర్రం వెంకటేశ్వర రావు, తనకు వినికిడి లోపం ఉన్నట్లు, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ని పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ఇవ్వలేదని, విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపగా, జిల్లా విద్యాధికారిని తగుచర్యకై ఆదేశించారు. కారేపల్లి గ్రామం, సింగరేణి మండలం నుండి అలగడి పద్మ, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఇనాం భూమి కబ్జాకు గురయినట్లు, తిరిగి తమకు ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవోను విచారించి, తగుచర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక బ్యాంకు కాలని, ఖానాపురం హవెలి నుండి సామినేని వెంకటేశ్వర్లు, తన కుమార్తె కు ఆధార్ కార్డ్ కొరకు అప్లై చేసినట్లు, ఆధార్ అప్రూవ్ కానట్లు తెలుపగా, తహశీల్దార్ ను తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి ముదిగుండ్ల నాగ అనిల్ కుమార్, తాను మూగ, చెవిటి వాడినని, డిగ్రీ చదివానని, ఉపాధి కోసం ఉద్యోగం ఇప్పించాలని కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిని తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. వైరా, హనుమాన్ బజార్ నుండి డి. నరసింహా రావు, తన కుమారునికి బిసి సంక్షేమ హాస్టల్ లో సీటు కొరకు కోరగా, జిల్లా బిసి సంక్షేమ అధికారిణిని తగుచర్యకై ఆదేశించారు. సింగరేణి మండలం, గ్రామం నుండి కొమ్ము ఉపేంద్రయ్య, తనకు 2020-21లో ఎస్సి యాక్షన్ ప్లాన్ క్రింద మంజూరయిన ఋణానికి సబ్సిడీ విడుదలకు కొరగా, ఇడి ఎస్సి కార్పొరేషన్ కి తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి డి. సంధ్య డబుల్ బెడ్ రూం మంజూరుకు కోరగా,తహశీల్దార్ కి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





## -పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**తరంగాలు/తొర్రూరు:**
నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.సోమవారం మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా తొర్రురు మండలం పోలేపల్లి గ్రామంలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పోలేపల్లి గ్రామంలో అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.గ్రామానికి చెందిన స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు తెలపడంతో స్థానిక అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు.ఏ సమస్యలైనా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధింత శాకాల అధికారులు, స్థానికులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, పార్టీ నాయకులు,యువజన నాయకులు,మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు పోషించే పాత్ర అద్వితీయం

## - మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్
## -వనపర్తి లోని పలువురు వైద్యులకు సన్మానం



**తరంగాలు-వనపర్తి**
దేశ ప్రజల కోసం లక్షలాది మంది డాక్టర్లు, ఆసుపత్రులు అందిస్తున్న నిరంతర సేవలకు గుర్తింపు, గౌరవ సూచకంగా నేషనల్ డాక్టర్స్ డే జులై 1న జరుపుకుంటున్నామని వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు.డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలోని డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహానికి నివాళులు అర్పించి వనపర్తి పట్టణంలోని పలువురు వైద్యులను వాకిటి శ్రీధర్ సన్మానించారు.
ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 1991 నుంచి ఏటా జులై 1న నేషనల్ డాక్టర్స్ డే నిర్వహిస్తోందని పేదల వైద్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ ఫిజీషియన్, పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి జులై 1 కావడంతో ఆయన జ్ఞాపకార్థం ఈ రోజును నేషనల్ డాక్టర్స్ డేగా పాటిస్తోందని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీకి స్నేహితుడైన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్.. ఆయనకు వ్యక్తిగత వైద్యుడిగానూ వ్యవహరించారు. కేంద్రం ఆయన్ను 1961లో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో సత్కరించింది. వైద్య వృత్తికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకోవడంతోపాటు వృత్తి నిబద్ధత, వైద్య రంగంలో మానవతా విలువల పెంపు కోసం నేషనల్ డాక్టర్స్ డే ను కేంద్రం అమలు చేస్తోందని వాకిటి శ్రీధర్ వివరించారు..

## మర్రిగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



**మర్రిగూడ తరంగాలు**
సోమవారం మర్రిగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 21 దరఖాస్తులు స్వీకరించారు. అందులో 9 దరఖాస్తులు పంచాయతీరాజ్, 9 దరఖాస్తులు రెవెన్యూ డిపార్ట్మెంట్, 1 దరఖాస్తు ఎలక్ట్రిసిటీ,దరఖాస్తు కో-ఆపరేటివ్,1 దరఖాస్తు కెపి వచ్చినట్లు ఎంపీడీవో చిన్న మునయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న మున్నయ్య తాసిల్దార్ బక్క శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరు మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా షేక్ యాకుబ్ పాషా

**గూడూరు తరంగాలు**
గూడూరు మండలం మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖలీల్ మరియు గూడూరు మండలం కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సయ్యద్ హుస్సేన్ ఆదేశాల మేరకు గూడూరు మండలం కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సయ్యద్ ఆధ్వర్యంలో నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షుడిగా షేక్ యాకుబ్ పాషా ఏకాగ్రేయంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్ గూడూరు మండల యూత్ ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్ గ్రామకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బిక్కు గ్రామ మాజీ ఉప సర్పంచ్




గాదె సత్తిరెడ్డి మసీద్ కమిటీ అధ్యక్షుడు గౌస్ మహమ్మద్ రఫీ దారం జానీ కందికట్ల ఉపేందర్ డాక్టర్ పాషా యాకుబ్ పాషా దస్తగిరి యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు

## పంటలను నాశనం చేస్తున్న జింకల ను అటవి ప్రాంతాలకు తరలించండి

**-రైతులు జింకల బెడద వల్ల పంట చేతికి రాక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది**
**-రైతుల సమస్యల పై నల్గొండ జిల్లా కేంద్రంలో అటవి శాఖ సుపరెండెంట్ ఎన్వీ రఘువీర్ ప్రతాప్ తో చర్చించిన యువనాయకుడు ఎంపీటీసీ సిలివేరు విష్ణు**

**మర్రిగూడ తరంగాలు**
రైతులు వేసిన పంటలను జింకలు విచ్చలవిడిగా తొక్కి తిని నాశనం చేస్తున్నాయని వీటి బెడద వల్ల రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురించిందని యువనాయకుడు దామెర బీమనపల్లీ ఎంపిటిసి సిలివేరు విష్ణు సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో అటవి శాఖ సుపరెండెంట్ ఎన్వీ రఘువీర్ ప్రతాప్ తో ఆయన గంట సేపు రైతులు పడే



ఇబ్బందులు సమస్యలపై చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని దామెర బీమనపల్లి, కమ్మగుడ , లెంకల పల్లీ , రాంరెడ్డి పల్లి, తానేదార్ పల్లి, గ్రామాల పరిసర ప్రాంతాల్లో రైతులు వేసిన పంటలను జింకలు నాశనం చేయడంతో పంట చేతికి రాక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని రాత్రిళ్ళు పంటలకు కాపలా కాసే పరిస్థితి వచ్చిందని అన్నారు. అదేవిధంగా వందలాది జింకలు వీధి కుక్కల దాడిలో మరనించాయని వాటిని అటవి గుట్టల ప్రాంతాలకు తరలించాలని గుర్తు చేస్తూ వినతి పత్రం అందజేశారు. గత రెండు మూడు సంవత్సరాల నుండి చాలా సార్లు ఈ సమస్యను అటవి శాఖ సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లుగ వ్యవహరించారని గుర్తు చేశారు ఇప్పటికైన సత్వరమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు పరిష్కరించకపోతే పార్టీలకతీతంగా రైతులతో కలిసి అటవి శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సుపెరెండెంట్ సానుకూలంగా స్పందిస్తూ వీలైనత తొందరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## పులిగిల్లకు బస్సు సర్వీసును పునరుద్ధరించడంతో గ్రామస్తుల హర్షం

**-ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు**




**వలిగొండ తరంగాలు**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని జిల్లా గ్రామానికి గత కొద్ది రోజులుగా బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతుండడంతో ఇట్టి పరిస్థితిని భువనగిరి శాసనసభ్యులు కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సును పునరుద్ధరించడం జరిగింది. తదనంతరం సోమవారం రోజున బస్సు యదార్ధంగా రాకపోకలు సాగించడంతో పులిగిల్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. దీనితో విద్యార్థులకు నిత్యం నిత్యం రాకపోకలు సాగించే విద్యార్థులు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంచార జాతుల సమస్యలు పరిష్కరించాలి

**హైదరాబాద్ తరంగాలు**
తెలంగాణ సంచార జాతుల మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ కలవడం జరిగింది. తెలంగాణ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంటెద్దు నరేందర్ మాట్లాడుతూ తోలు బొమ్మలు వారు బొప్పాలు వీరు మా సంచార జాతికి చెందిన కులం వారు వికారాబాద్. సంగారెడ్డి. మెదక్ .రంగారెడ్డి. నారాయణపేట. వివిధ జిల్లాలలో తోలుబొమ్మలాట ఆడుతూ జీవనం గడుపుతున్నారు ఈ జిల్లాలలో నివసించే వారికి ఎమ్మార్వో ఆఫీస్ నుండి కులం సర్టిఫికెట్ రావడం లేదు కాబట్టి వీరి కులం పేరు బిసి కమీషన్ లో చేర్చి వారికి కులం సర్టిఫికెట్ త్వరగా తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని బిసి కమిషన్ చైర్మన్ ని కోరడం జరిగింది. తెలంగాణ




సంచార జాతుల సంఘం గౌరవ అధ్యక్షులు సమ్మయ్య మాట్లాడుతూ తోలుబొమ్మల కులం వారి వీధులలో తోలుబొమ్మలు ఆటలు ఆడుతూ ఉరురా తిరుగుతూ అతి దుర్భరమైన జీవనం గడుపుతున్నారు అని చైర్మన్ కి తెలియజేసినారు. తెలంగాణ సంచార జాతుల మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షులు కోట అనిత మాట్లాడుతూ మా సంచార జాతుల కుటుంబాలు ఆర్థికంగా జీవనోపాధి పరంగా విద్యాపరంగా చాలా వెనుకబడి ఉన్నాము అని బీసీ కమిషన్ చైర్మన్ కు వివరించడం జరిగింది. తోలుబొమ్మలాట సంఘం నుండి పాల్గొన్న వారు వెంకటయ్య. వంశీరాజ్. శ్రీనివాస్ . తదితరులు పాల్గొన్నారు. బీసీ సంఘం కమిషన్ వకులు భరణం క్రీష్ణ మోహన్ కు సమస్యలు వివరించగా వారు మా పట్ల సానుకూలంగా స్పందించారని సమస్యలు పై తగు చర్యలు తీసుకొని పరిష్కరిస్తానని అన్నారు.

## సిఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ సమావేశం

**మర్రిగూడ తరంగాలు**
మర్రిగూడ మండల కేంద్రంలో పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రైతుబంధు పథకం పైన రైతుల సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడిఏ ఎల్లయ్య హాజరైనారు. ఈ సందర్భంగా రైతుల సలహాలు సూచనల నివేదికను ప్రభుత్వానికి పంపుటకు మినిట్స్ రిపోర్ట్స్ ను సహకార అధికారులు సేకరించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు మహేశ్వరం మారమ్మ,పాడాల లింగయ్య,మొగదాల ముత్యాలు, ఉప్పునూతల మల్లయ్య, మండాల ఆచ్చయ్య, ఆంబోతు బొద్య, బాయికాడి ఏడుకొండలు, మామిడి యాదయ్య, గుంటొజు రామాచారి,చామకూర తేజశ్రీ, సహకార అధికారులు అసిస్టెంట్ రిజిస్టర్ రామనరసయ్య వ్యవసాయ అధికారులు ఏఓ హేమలత,ఏఈవోలు విజయకుమార్, పావని, శ్రీలత, సుజాత,సంఘం సీఈవో రావిరాల శ్రీనివాస్, సంఘం సిబ్బంది కోట మల్లికార్జున్,రావిరాల శివసాయి,కట్కూరి సందీప్, మాదగొని పరమేష్ మరియు సంఘం సభ్యులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ తోటల క్షేత్ర స్థాయి సందర్శన





**తరంగాలు ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం**
రామ్చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో వర్ధన్నపేట, పర్వత గిరి, రాయపర్తి నెక్కొండ మండలాలకు చెందిన రైతులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట,అశ్వారావుపేట లలో గల ఆయిల్ పామ్ తోటలలో సందర్శనకు తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ఆయిల్ పామ్ సాగు మరియు ప్రొసెసింగ్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస్ రావు ,రామ్చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ కంపెనీ జిఎం సతీష్, డివిజన్ ఉద్యాన అధికారి సుస్మిత, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్లు దేవరాజు, రిషి , ప్రణయ్ అఖిల్, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన BZ Space సంస్థ కార్యాలయంను ముఖ్యఅతిథిగా పాల్గొని

**-ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**




**శేరిలింగంపల్లి తరంగాలు**
మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన BZ Space సంస్థ కార్యాలయంను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు హరి కృష్ణ , లింగం తదితరులు పాల్గొన్నారు.

# చీకటి గదిలో షూటింగ్.. భయమేసి బయటకు పరుగు తీసిన అర్జున్‌రెడ్డి భామ



చీకటి గదిలో సన్నివేశం తీస్తుంటే.. భయమేసి బయటకు పరిగెత్తుకొచ్చిందట 'అర్జున్‌రెడ్డి' భామ షాలినీ పాండే. ఈ అందాలభామ నటించిన 'మహారాజ్' సినిమా ఇటీవలే ఓటీటీలో విడుదలై అద్భుతమైన ఆదరణ పొందుతున్నది జునైద్‌ఖాన్, జైదీప్ అహ్లావ్ హీరోలుగా నటించిన ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ మల్హోత్రా తెరకెక్కించారు. ఈ సినిమా విజయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఇచ్చిన ఇంటర్వ్యూలో షూటింగ్ సమయంలో జరిగిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది షాలిని. '1800 కాలంలో జరిగిన యథార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కించిన సినిమా ఇది. ఇందులో నా కేరక్టర్ పేరు 'కిషోరి'. అద్భుతమైన పాత్ర. కథానుగుణంగా ఓ రొమాంటిక్ సన్నివేశాన్ని తీస్తున్నారు సిద్ధార్థ్ మల్హోత్రా. చీకటి గదిలో తీస్తున్న ఫీల్ రావడానికి నేచురల్ లైటింగ్‌నే వాడారు. నాకేమో చీకటి అంటే భయం. ఆ సీన్ చేస్తున్నప్పుడు ఒక్కసారిగా భయం వేసింది. లేచి బయటికి పరుగు తీశాను. నా పరిస్థితిని గమనించిన దర్శకుడు సిద్ధార్థ్ చుట్టూ ప్రశాంతమైన వాతావరణాన్ని సెట్ చేసి, నాకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా షూట్ చేశారు. ఆ సందర్భాన్ని తలచుకుంటే నిజంగా నవ్వొస్తుంది' అంటూ చెప్పుకొచ్చింది షాలిని.




# విక్రమ్ 'తంగలాన్' విడుదల తేదీపై ఇంట్రెస్టింగ్ అప్‌డేట్


కోలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా ప్రేక్షకుల ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రాలలో తంగలాన్ ఒకటి. తమిళ హీరో చియాన్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు 'కబాలి', 'కాలా', 'సర్పట్ట పరంపర' చిత్రాల ఫేమ్ పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ రావడంతో పాటు సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఇక ఈ సినిమా విడుదల తేదీ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాను మొదట జనవరి 26 విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. ఇక ఆ తర్వాత ఫిబ్రవరిలో విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. కానీ అప్పుడు కూడా ఈ సినిమాకు కలిసి రాలేదు. అయితే తాజాగా ఈ మూవీ విడుదల తేదీపై ఒక సాలిడ్ అప్‌డేట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీని ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆగష్టు 15 రేసులో ఉన్న పుష్ప 2 డిసెంబర్‌కు వాయిదా పడగా.. ఆ స్థానంలో రామ్– పూరీ కాంబోలో వస్తున్న డబల్ ఇస్మార్ట్ వస్తుంది. ఇక ఆగష్టు 15 కి తంగలాన్ కూడా వస్తే బాక్సాఫీస్ క్లాష్ ఏర్పడే అవకాశం ఉంది. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొతు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. 'సర్పట్ట పరంపర' ఫేమ్ పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు.

# సుధీర్ బాబు హీరోగా పాన్ ఇండియా మూవీ..

## సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్

వైవిధ్యమైన చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న కథానా యకుడు సుధీర్ బాబు. నవ దళపతిగా అభిమానుల మన్ననలు అందుకుంటున్న ఈయన ఓ సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఇది భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందనుంది. ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఆడియెన్స్‌కి అందించేలా, లార్జర్ దేన్ లైఫ్ స్టోరీ లైన్‌తో ఇంతకు ముందెన్నడూ చూడని డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కబోతున్నఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎంతో ప్రాధ్యానత ఉంది. వెంట్ కళ్యాణ్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జూన్ 14న విడుదలైన హరోంహర చిత్రంతో సుధీర్ బాబు రీసెంట్‌గా సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. అందులో యాక్షన్ సన్నివేశాలు, గ్రిప్పింగ్ కథనంకు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది. రుస్తుం, టాయ్‌లెట్:

ఏక్ ప్రేమ్ కథ, ప్యాడ్ మ్యాన్, పరి వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రేరణ అరోరా సమర్పణలో ఇప్పుడు సుధీర్ బాబు చేయబోతున్ పాన్ ఇండియా సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్ చిత్రం రూపొందనుంది. త్వరలోనే చిత్ర యూనిట్‌తో బాలీవుడ్ హీరోయిన్ జాయిన్ కానుంది. త్వరలోనే మేకర్స్ ఆ వివరాలను తెలియజేస్తారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది శివరాత్రి సందర్భంగా మార్చిలో విడుదల చేయనున్నారు.లోతైన కథతో రానున్న ఈ చిత్రంలో కుట్ర, పన్నాగాలు కలగలిసిన చెడుకి, మంచి జరిగే యుద్ధంగా ఇండియన్ సినిమాల్లో ఓ మైల్ స్టోన్ మూవీలా బిగ్గెస్ట్ పాన్ ఇండియా చిత్రంగా ఇది తెరకెక్కనుంది. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ "నేను ఈ సినిమా స్క్రిప్ట్ నచ్చి ఏడాది పాటు టీమ్‌తో ట్రావెల్ అవుతున్నాను. డిఫరెంట్ కంటెంట్‌తో రూపొందనున్న ఈ సినిమాతో ప్రేక్షకల ముందుకు ఎప్పుడెప్పుడు వద్దామా అని చాలా ఆతృతగా ఎదురుచూస్తున్నాను. వరల్డ్ క్లాస్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ప్రేక్షకులకు అందించటానికి ప్రేరణ అరోరా, ఆమె టీమ్ సభ్యులు ఎంతగానో కష్టపడుతున్నారు. ఇది ప్రేక్షకుల మనసుకు హత్తుకుంటుందనే గట్టి నమ్మకం ఉంది" అన్నారు. ప్రేరణ అరోరా, శివిన్ నారగ్, నిఖిల్ నంద, ఉజ్వల్ ఆనంద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మన పురాణాలతో అనుసంధానం చేయబడిన ఎన్నో రహస్యాలను ఇది వెలికి తీస్తుంది. ప్రేక్షకులకు ఈ సినిమా ఓ ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుంది. సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగస్ట్ 15న విడుదల చేయనున్నారు.




# అవును నేను తప్పు చేశాను. మరోసారి జరగనివ్వను.. సమంత



అవును నేను తప్పు చేశాను. ఎట్టి పరిస్థితుల్లో మరోసారి అలాంటి పొరపాటు జరగనివ్వను. అంటూ గట్టిగా నిర్ణయమే తీసుకున్నారు స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం బ్రేక్‌లో ఉన్న ఈ బ్యూటీ, త్వరలో మళ్లీ కెరీర్‌ను రీస్టార్ట్ చేసేందుకు రెడీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో తన ఫ్యూచర్ ప్లాన్స్ గురించి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు సామ్ గత ఏడాది ఖుషి సినిమాతో ఆడియన్స్ ముందుకు వచ్చిన సమంత, ఆ తరువాత ఇంత వరకు కెమెరా ముందుకు రాలేదు. ఒకటి రెండు ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నా.. అఫీషియల్‌గా ఏ సినిమా పట్టాలెక్కలేదు. దీంతో కొద్ది రోజులుగా ఆడియన్స్‌తో టచ్‌లో లేకుండా పోయారు ఈ బ్యూటీ. సడన్‌గా ట్రెండింగ్‌లోకి వచ్చిన ఈ బ్యూటీ తన ఫ్యూచర్ ప్లాన్స్ గురించి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ఆ మధ్య తన హెల్త్ ఇష్యూ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ బ్యూటీ, ప్రస్తుతం ఫుడ్ విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నానని చెప్పారు. తాను తినే విషయంలోనే కాదు తాను ప్రమోట్ చేసే ఫుడ్ విషయంలో కూడా ఒకటికి రెండు సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్నా అన్నారు సామ్. ఆరోగ్యకరమైన ఫుడ్‌కి మాత్రమే బ్రాండింగ్ చేస్తానని చెప్పారు. తనలా మరొకరు బాధపడకూడదన్న ఉద్దేశంతో సమంత తీసుకున్న నిర్ణయంపై ఫ్యాన్స్ గర్వంగా ఫీల్ అవుతున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com